PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 209, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 19 - సెప్టెంబర్ - 2026 , వెల రూ.5/-

## బెంగాల్ ఉపపోరు: మమత వర్గం పార్టీకి 'ఫుట్‌బాల్ ప్లేయర్'.. రెబల్ వర్గానికి 'ఎన్వలప్'


2లో

తృణమూల్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాలకు కొత్త పేర్లు, గుర్తులు కేటాయింపు

మమత వర్గానికి 'మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు ఖరారు

రెబల్ వర్గానికి 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్'గా గుర్తింపు

మమత వర్గానికి 'ఫుట్‌బాల్ ప్లేయర్', ఆరుప్ వర్గానికి 'ఎన్వలప్' చిహ్నం

బెంగాల్ ఉపఎన్నికల కోసం ఈసీ తాత్కాలిక ఏర్పాటు

## పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి.. 15 మంది మృతి


2లో

పాకిస్థాన్‌లోని కోహట్‌లో మసీదుపై ఉగ్ర దాడి

ఈ ఘటనలో ఐదుగురు పోలీసులతో సహా 15 మంది మృతి

50 మందికి పైగా తీవ్ర గాయాలు, పలువురి పరిస్థితి విషమం

పోలీసు కార్యాలయమే లక్ష్యంగా దాడి జరిగినట్లు అనుమానం

ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించలేదు


2లో

## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్.. రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

- దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్
- ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వ ఎంవోయూ
- ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి
- 45 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల సామర్థ్యం

## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం: విజయసాయిరెడ్డి


2లో

- సీమ ప్రాంత అభివృద్ధికి ప్రతిరూపంగా కొత్త పార్టీ రాబోతోందన్న విజయసాయిరెడ్డి
- టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యతనిచ్చాయని విమర్శ
- యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి రతనాలసీమగా మారుస్తానని హామీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభం కాబోతోందని, రాయలసీమ ప్రాంత అభివృద్ధి,

# విశాఖకు ఐటీ కళ.. అమరావతిలో క్వాంటం విప్లవం

### రూ.526 కోట్ల పెట్టుబడులతో 10 ఐటీ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

- అమరావతి కేంద్రంగా క్వాంటం టెక్నాలజీ హబ్.. రూ.2,700 కోట్లతో సృష్టి క్వాంటం సంస్థ
- లోకేశ్ ప్రత్యేక చొరవ... ఏపీకి ఐటీ, క్వాంటం కంపెనీల క్యూ.. వేల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో ఏపీకి తరలివస్తున్న టెక్ కంపెనీలు
- విశాఖలో డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ భారీ ఆపరేషన్స్ సెంటర్ల ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9,000 కొత్త ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న




ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో రాష్ట్రానికి దిగ్గజ ఐటీ, మిగతా 2 లో


2లో

## 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం

మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు

ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు

రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం

కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం

# విశాఖను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు భేటీ

- విశాఖకు ఐటీ కళ.. చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలు
- రూ.526.25 కోట్ల విలువైన 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర
- విశాఖలో భారీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల మిగతా 2 లో

## బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ప్రయత్నించామని వెల్లడి

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు



హైదరాబాద్: ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మిగతా 2 లో


2లో

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

- సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు స్పందన
- వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య
- 3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్
- తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో ప్రకటించానని స్పష్టీకరణ
- అబద్ధాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు

# 22ఏ భూములపై సర్కార్ కీలక నిర్ణయం.. సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!

### పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ

చైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్

ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం

భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన

క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి

హైదరాబాద్: తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ చైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు



ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం


2లో

- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



శనివారం - 19 - సెప్టెంబర్ - 2026

# రాక్షస పాలనలో టిడ్కో ఇళ్లు సర్వనాశనం..!

### మెటీరియల్ దొంగలపై చర్యలు తప్పవు

### అర్హులందరికీ పక్కా గృహాలు నిర్మించడమే లక్ష్యం: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 18; నేటి శుభోదయ: మాచర్ల: వైసీపీ పాలనలో మాచర్ల పట్టణంలోని టిడ్కో గృహాలను నిర్లక్ష్యం చేసి సర్వనాశనం చేశారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉంచిన ఇసుక, కంకర, సిమెంట్, ఇనుము తదితర నిర్మాణ సామగ్రి దుర్వినియోగంపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మాచర్ల పట్టణంలో టిడ్కో గృహాలను నిర్మించినట్లు తెలిపారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యానికి గురిచేసిందని ఆరోపించారు. నిర్మాణాలకు సిద్ధంగా ఉంచిన సామగ్రి కూడా దుర్వినియోగానికి గురైందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజాదర్బార్‌లో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఆయా సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సీఐ వేణుబాబు, హౌసింగ్ డీఈ బాలాజీ నాయక్, ఏఈ మరియదాసు, కూటమి పార్టీల నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, బృంగా రమణారావు, కొమెర దుర్గారావు, వజ్రం నాయక్, గుత్తి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు రామసేన అధ్యక్షుడు 'కంబాల' ఆపన్నహస్తం..!!

### – దళిత కుటుంబానికి రూ.10 వేలు.. డయాలసిస్ బాధితుడికి రూ.20 వేలు ఆర్థిక సహాయం



కోరుకొండ, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. తాజాగా రెండు వేర్వేరు కుటుంబాల కష్టాలను తెలుసుకుని స్పందించిన ఆయన, ఒక దళిత కుటుంబానికి రూ.10 వేలు, డయాలసిస్ చికిత్స పొందుతున్న దళిత యువకుడి వైద్య ఖర్చుల కోసం రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. గోకవరం గ్రామానికి చెందిన లంక సత్యనారాయణ (సత్తిబాబు) మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. కుటుంబంలో నెలకొన్న విషాద పరిస్థితిని దళిత నాయకుడు వరసాల ప్రసాద్ కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లి, కుటుంబానికి సహాయం అందించాలని కోరారు. విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, విషాదంలో ఉన్న కుటుంబానికి తనవంతు అండగా నిలవాలని నిర్ణయించారు. వెంటనే రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి, ఆ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేయాలని నాయకులకు సూచించారు. అదే విధంగా కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన దళిత యువకుడు ఆరి శివ మణికంఠ డయాలసిస్ చికిత్స పొందుతూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం కుటుంబ సభ్యుల ద్వారా నాయకులకు తెలిసింది. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అవసరమని దళిత నాయకులు వరసాల ప్రసాద్ కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. పరిస్థితిని తెలుసుకున్న ఆయన తక్షణమే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. కంబాల శ్రీనివాసరావు సూచనల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, నాగ రమేష్, అన్నం చల్లారావు, రాయపాటి సత్యనారాయణ, గొంతుల రామకృష్ణ, మందపాటి సతీష్ కుమార్, ఆకాశపు సన్నీ తదితరులు గోకవరం, సింగరాయపాలెం గ్రామాల్లోని బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. గోకవరం సత్తిబాబు కుటుంబానికి రూ.10 వేల సహాయాన్ని, సింగరాయపాలెం శివ మణికంఠకు వైద్య ఖర్చుల కోసం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబాలకు అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందించిన కంబాల శ్రీనివాసరావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి

# జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

### అనంతపురంలోనీ పల్లె ఉమా నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు

### ఉమ్మడి జిల్లాల నుంచి భారీగా విచ్చేసిన పల్లె అభిమానులు, టీడీపీ శ్రేణులు.

### జనసంద్రంగా మారిన పల్లె నివాసం

### పల్లె ఉమా ఘాట్ వద్ద నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం అనంతపురంలోని వేణుగోపాల్ నగర్లోనీ పల్లె ఉమాగారి నివాసంలో పల్లె కుటుంబ సభ్యులు పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్యరాణి దంపతులతో కలసి కుటుంబ సభ్యులు,నియోజవర్గ ప్రజల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న పల్లె అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పల్లె నివాసం అభిమానులు, టీడీపీ శ్రేణులతో కిక్కిరిసి జనసంద్రంగా మారింది. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి అభిమానులు, పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా ముచ్చటించారు. తనపై అభిమానంతో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పల్లె ఉమా ఘాట్ వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు, అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా అనంతపురం, పుట్టపర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిమానులు, టీడీపీ శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం ,సత్యసాయి జిల్లాల నుంచి వేలాది మంది తరలివచ్చి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలి




హైదరాబాద్, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: నవంబర్ 21, 22వ తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర యంత్రాగం సంసిద్ధం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర సమావేశంలో జరిగిన నిర్ణయాలను పాత్రికేయులకు తెలియజేస్తూ అక్టోబర్ 31వ తేదీ నాటికి సభ్యత్వాలు పూర్తి చేసి మండల, జిల్లా మహాసభలు పూర్తి చేయాలని మరియు నవంబర్ 21, 22వ తేదీలలో రంగారెడ్డి జిల్లాలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని అందుకొరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ముఖ్యంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సభలు సమావేశాలు సెమినార్లు నిర్వహించాలని చాలా కాలంశీ తర్వాత కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన జన గణనలో కుల గణన ను చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 40 ప్రశ్నలతో కూడిన గెజిట్ ప్రశ్నావళి ని రద్దుచేసి అన్ని రాజకీయ పక్షాలతో, బీసీ సంఘాలతో న్యాయ కోవిదులతో సమావేశ ఏర్పాటు చేసి వారి సూచనల ద్వారా మాత్రమే నూతన ప్రశ్నావళిని తయారు చేయాలని, అలాగే తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో ఆమోదించిన స్థానిక సంస్థల 42 శాతం రాజకీయ రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలనే డిమాండ్స్ తో రౌండ్ టేబుల్ సమావేశాలు సెమినార్లు నిర్వహించి మహాసభలను విస్తృతంగా ప్రచారం చేసి విజయవంతం చేయాలని వారు కోరారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులుకలవేణి శంకర్, సూచనల మేరకు పలు నిర్ణయాలు చేసినట్లు వారు తెలియజేస్తూ వాటి అమలుకు అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ఆఫీస్ బేరర్లు కృషి చేయాలని అన్నారు. వారి వెంట బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ దశరథ, పల్నాటి యాదయ్య, చింతకింది కుమారస్వామి, అశోక్, యల్ శ్రవణ్ కుమార్, వనం సత్యనారాయణ, ప్రమీల ఉన్నారు.

# రూ.27,500 పలికిన భగీరథ గణపతి లడ్డు




ఒంగోలు, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: స్థానిక కేశవస్వామిపేటలోని భగీరథ మహర్షి మందిరం వద్ద భక్తుల్లో ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేలా పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరాభవ నామ సంవత్సరంలో తొలిసారిగా గణపతి ట్రావెల్స్ అధినేత దేనువకొండ గణపతిరాజు, కుమారి దంపతుల కైంకర్యంతో గణపతి మండపాన్ని ఏర్పాటు చేశారు.

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గణపతి నిమజ్జనం సందర్భంగా లడ్డూ ప్రసాదం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో కొప్పోలుకు చెందిన పచ్చళ్ళ సుజాత కుటుంబ సభ్యులు రూ.27,500కు లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా భగీరథ మందిర నిర్వాహక కమిటీ అధ్యక్షులు జుటూరి శ్రీనివాసరావు, కార్యదర్శి రెడ్డి పరమేశ్వరరావు, కోశాధికారి జుటూరి వెంకట దుర్గ హర్ష వర్ధన్, మిండాల వెంకట నారాయణ, దుంపల వెంకట కృష్ణారావు, నక్కా వసంత నాయుడు తదితరులు లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్న పచ్చళ్ళ సుజాత కుటుంబ సభ్యులను శాస్త్రోక్తంగా ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ సభ్యులు రాధా రమణ గుప్తా జంధ్యం, ధనిశెట్టి రామునాయుడు, ధేనువుకొండ గణపతి రాజు మరియు పలువురికి స్వామివారి ఆశీర్వాదం అందించారు.అనంతరం గణపతి స్వామివారి విగ్రహాన్ని మేళతాళాల నడుమ భక్తిశ్రద్ధలతో నిమజ్జనం కోసం కొత్తపట్నానికి తీసుకెళ్లారు.

# ఏకలవ్య పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



చింతూరు, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లా చింతూరు మండలం లక్కవరం గ్రామంలోని ఏకలవ్య పాఠశాల విద్యార్థిని గురువారం ఫినాయిల్ తాగింది. ప్రస్తుతం విద్యార్థిని పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు తెలుస్తుంది.ఈ వార్త ఆలస్యంగా శుక్రవారం వెలుగు చూసింది. తెలిసిన వివరాలు ప్రకారం ఏకలవ్య పాఠశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని గురువారం పాఠశాలలో ఫినాయిల్ తాగింది.ఇది గమనించిన పాఠశాల సిబ్బంది విద్యార్థిని ను హుటా హుటిన తులసిపాక లోని ప్రాథమిక వైద్య కేంద్రానికి తీసుకుని వెళ్లారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం చింతూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు రిఫర్ చేశారు. వైద్యం అందించిన చింతూరు వైద్యులు విద్యార్థినికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతుంది. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలుస్తుంది. విద్యార్థిని ఫినాయిల్ ఎందుకు తాగిందో ఉన్నతాధికారుల విచారణలో తెలియనుంది.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేయండి : ప్రిన్సిపాల్




చింతూరు, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ డిగ్రీ కోర్సుల్లో సెకండ్ ఫేజ్ అడ్మిషన్లకు సీట్లు అందుబాటులో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. మణిమాల తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా సమానమైన విద్యార్హతలు పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు కళాశాలను సంప్రదించి అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల వివరాలు మరియు అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాలని కోరారు. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో ఆన్లైన్ చేయించుకోవాలని తెలియజేశారు. సెకండ్ ఫేజ్ అడ్మిషన్లకు సంబంధించిన గడువు తేదీలోపు 18-09- 2026 నుండి 21 -09 -2026 వరకు విద్యార్థులు అవసరమైన ధృవపత్రాలతో కళాశాలను సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చునని తెలిపారు.

# డాక్టర్ సుంకర గోపాలయ్య కు జాతీయ స్థాయి సాహిత్య పురస్కారం



తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 18 (నేటి -శు భోదయ)ప్రముఖ సాహితీ విమర్శకుడు, డి.ఆర్.గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి డా.సుంకర గోపాలయ్య కు జాతీయస్థాయి సాహిత్య పురస్కారం లభించింది.భీమునిపట్నం సాహితీ యజ్ఞం, భీమిలి సంస్కృతి వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన "విమర్శ" పోటీలలో డాక్టర్ సుంకర గోపాలయ్య విశేష ప్రతిభ కనబరిచారు. ఆయన రచించిన విమర్శనా వ్యాసం న్యాయ నిర్ణేతల ప్రశంసలు అందుకుని పురస్కారానికి ఎంపికైంది."ఉత్తరాంధ్ర వర్ధమాన కవిత్వం" అంశంపై డాక్టర్ సుంకర గోపాలయ్య విశ్లేషణాత్మకంగా రాసిన వ్యాసం పోటీలో ఉత్తమ రచనగా నిలిచింది. ఈ మేరకు ఆయనకు ప్రతిష్టాత్మక అవార్డును బహుకరిస్తున్నట్లు నిర్వాహక సంస్థలు ప్రకటించాయి.నవంబర్ 1వ తేదీన భీమునిపట్నంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో నగదు బహుమతిని అందజేసి ఆయన్ను ఘనంగా సత్కరిస్తారు. ఈ సందర్భంగా పలువురు సాహిత్య ప్రముఖులు, సన్నిహితులు డాక్టర్ సుంకర గోపాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువత భవితకు భరోసా ముఖాముఖికి

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చుడిగాలి పర్యటన




నంద్యాల, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత భవితకు భరోసా ఇచ్చేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రత్యేక చొరవతో రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు చేపడుతున్న పథకాలు, నూతన భారీ పరిశ్రమల ఏర్పాటు, ఆధునిక టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి పథకాలు, ఆధునిక శిక్షణ తదితర అంశాలు విద్యార్థులకు వివరిస్తూ, యువత తన సొంత కాళ్ళపై నిలబడుతూ, తోటి యువకు ఉపాధి ఇచ్చేలా తయారు కావాలని పిలుపు నిస్తూ, యువతలో చైతన్యం కోసం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం చుడిగాలి పర్యటనలు చేశారు.ఉదయం బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "యువత భవితకు భరోసా" ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, యువతతో నేరుగా ముచ్చటించారు.యువత ఆశయాలు, వారి విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై వారితో మాట్లాడి, వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు.మధ్యాహ్నం పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "యువత భవితకు భరోసా" ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో నేరుగా ముచ్చటించి వారి ఆశయాలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై చర్చించారు. వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని, భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి ఎదగడానికి అవసరమైన అవకాశాలపై వారితో మాట్లాడారు. సాయంత్రం శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామంలోని ప్రభాత్ విద్యాసంస్థలో యువత భవితకు భరోసా ముఖా ముఖి నిర్వహించారు. నేటి యువత స్వశక్తితో సమాజంలో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎలా తీసుకోవాలి, ఏ ఏ పథకాలు ఉన్నాయి, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, యువత పోటీ తత్వంలో నిలిచేందుకు ఆధునిక శిక్షణ ఎలా అందుకోవాలి అన్న అంశాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. విద్యార్థుల నుంచి కూడా సలహాలు, సూచనలు తీసుకోవడం ప్రత్యేకం.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడా సామాగ్రి విరాళం



యాడికి సెప్టెంబర్ 18 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రీడా వికాసానికి బోయరెడ్డిపల్లె అదాని సిమెంట్ మేనేజ్మెంట్ సి ఎస్ ఆర్ నిధుల నుంచి విరాళం అందజేసింది. ఏపీటీఎఫ్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ విన్నపం మేరకు సి ఎస్ ఆర్ మేనేజర్ రామ్‌రాజ్ శుక్రవారం సుమారు ?20,000 విలువైన వాలీబాల్ క్రీడా సామాగ్రిని అందజేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, వారిస్, పి.డి. శివశంకర్‌లకు ఈ సామగ్రిని అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు తెలిపారు. ఇందులో 12 జతల షూస్, 1 నెట్, 2 పోల్స్, మరియు 4 వాలీబాల్స్ ఉన్నాయని పేర్కొన్నారు.పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు (పి.డి.లు) చంద్రకళ, శివశంకర్ క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ విద్యార్థులను జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నారని హెచ్ఎం తెలిపారు. అయితే, ప్రాక్టీస్ కోసం తగినంత క్రీడా సామాగ్రి లేకపోవడంతో ఈ విషయాన్ని అదాని సిమెంట్స్ ప్రతినిధి రామ్‌రాజ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారని చెప్పారు. గతేడాదితో పాటు ఈ సంవత్సరం కూడా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా క్రీడా పరికరాలు అందించి సహకరించిన అదాని సిమెంట్స్ యాజమాన్యానికి, రామ్‌రాజ్‌కి ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

## వివిధ శాఖలలో జరుగుతున్న

# అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు

### నాయుడు గారు 2024 నుంచి జిల్లాకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 18:- నేటి శు భోదయ: జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పెండింగ్ లేకుండా త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నవంబర్- 2024, సంవత్సరం నుంచి ఇప్పటివరకు జిల్లాలోని వివిధ శాఖలకు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. జిల్లాలో దాదాపు 24 శాఖలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం ఇచ్చిన అస్యూరెన్స్ పనులన్నీ పూర్తి చేయకపోతే మన జిల్లా అభివృద్ధిలో వెనుకబడే అవకాశం ఉందన్నారు. 24 శాఖల హెచ్ ఓ డి లు అభివృద్ధి పనుల నిర్వహణలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాలులో 30 లక్షలతో మంజూరు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ భవనం వెంటనే పూర్తి చేయడం జరిగిందని ఇలా ప్రతి శాఖ తమకు కేటాయించిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్ డి ఎ పిడి శైలజ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి ఆయుబ్ హుస్సేన్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్--2026పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష వియంసి కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, సెంట్రల్ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇప్పటివరకు 94 శాతం హియరింగ్స్ పూర్తి కాగా, సుమారు 2,500 హియరింగ్స్ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే, పరిశీలన అనంతరం సుమారు 7,500 ఓట్లను తొలగించినట్లు, 1,10,000 ఓట్లకు సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసినట్లు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అర్హత కలిగిన పౌరులు కొత్త ఓట్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవడం, మరణించిన ఓట్లను తొలగించేందుకు అభ్యర్థించడం, వేరే ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్ల చిరునామాలను మార్పులు చేయడం, ఓటరు వివరాల్లో అవసరమైన చేర్పులు, మార్పులు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులను (బీఎల్ఓలను) సంప్రదించి సంబంధించిన ఫామ్ను పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల షేక్ అన్సారీ (×దీజ), డి.కాశినాధ్ (జూ×(వీ)), ఎన్. వెంకట్ (దీజీ), వినోద్ కుమార్ (దీ్రూ), , ఎన్ సాంబశివరావు (ఙజూ), జి సుందర్ పాల్ (ా=జూ), పి. పరమేశ్వర రావు (ూూ్రూ), బి. వంశీ కృష్ణ (జీ్రూ), ఏఈఆర్వోలు కె. సంజయ్ రత్నకుమార్, రాంబాబు, దివ్య, లక్ష్మి, ప్రభుదాస్, దుష్యంత్, ఎలక్షన్ ఎస్డీటీ ఎస్. సురేష్ కుమార్ ఎలక్షన్ ఎస్ ఎస్.కె.న్యమత, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ కోర్టులో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానా




విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ నగరంలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం సర్కిల్-2 కార్యాలయంలో సంచార న్యాయస్థానం (మొబైల్ కోర్టు) నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, రహదారులపై చెత్తాచెదారం వేయడం, రోడ్లపై పశువులు, పెంపుడు కుక్కలను విచ్చలవిడిగా వదిలేయడం, కాలువల్లో వ్యర్థాలు వేయడం ద్వారా మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించడం, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని గుర్తించారు. ఈ ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 17 కేసులు నమోదు చేసి నిందితులను మొబైల్ కోర్టులో జడ్జి టి.ఎ.ఎస్.ఎస్.ఆర్.ఎ. రిషిక్ ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన జడ్జి నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించగా, మొత్తం రూ. 5,480/- జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. రహదారులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, నిబంధనలను పాటించి నగర పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భవిష్యత్తులో కూడా మొబైల్ కోర్టుల ద్వారా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరియు ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సామూహికంగా కుంకుమ పూజలు పాల్గొన్న బొండా సుజాత





విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-64వ డివిజన్ లోని కండ్రికలో శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 8వ గణపతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 5వ రోజు శుక్రవారం సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు సతీమణి బొండా సుజాత పాల్గొన్నారు. తొలుత స్వామి వారికి దీపారాధన చేసి, కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బొండా సుజాత నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి చవితి నవరాత్రి ఉత్సవాలను శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్గనైజర్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 7.30 నిమిషాలకు ప్రాతఃకాల పూజ, 10గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని సుజాత పేర్కొన్నారు. హిందువులు పరమ పవిత్రంగా పూజించే ఘన నాధుని పండుగను దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్గనైజర్ కె.రవికుమార్ అధ్వర్యంలో 8సంవత్సరాల నుండి చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. స్వామివారికి పూజా కార్యక్రమాలతో పాటు ప్రతి రోజూ మధ్యాహ్నం 12గంటల నుండి వేలాది మంది భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వినాయకుని ప్రజలంతా సుఖ సంతోషాలతో పాటు, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నానని బొండా సుజాత తెలిపారు. స్వామి వారి సేవకు శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ సభ్యులు, అనేక మంది దాతలు, సహాయ సహకారాలు అందిస్తున్నారని శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వహకులు కె. రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లు మహేష్, పోలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర,తోట సత్యనారాయణ,తోట వెంకట ప్రసాద్,పట్టేం శెట్టి నాగమణి,ఇ. హరికృష్ణ రెడ్డి, స్థానిక భక్తులు తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పటిక లింగం ప్రతిష్టాపన మరియు ఆలయ అభివృద్ధికి 80,116 విరాళం అందజేత



యాడికి సెప్టెంబర్ 18 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న స్పటిక లింగం ప్రతిష్ఠాపన మహోత్సవం మరియు ఆలయ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం పత్తికొండ గ్రామానికి చెందిన కీర్తిశేషులు చింతా పాండురంగయ్య ధర్మపత్ని లక్ష్మీదేవి రూ. 80,116 (ఎనభై వేల నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు. గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులను కలిసి ఈ విరాళం మొత్తాన్ని ఆమె భక్తిశ్రద్ధలతో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... స్పటిక లింగం ప్రతిష్ఠాపన మహోత్సవంతో పాటు దేవస్థాన ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. స్వామివారి సేవలో భాగస్వామ్యులవుతూ శ్రీమతి లక్ష్మీదేవి చూపిన ఉదారత, దాతృత్వం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తయి, భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి రావాలంటే దాతల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కావున భక్తజనులు, ఆధ్యాత్మికవేత్తలు, దాతలు తమ వంతుగా ముందుకు వచ్చి ఆర్థికంగా సహకరించి ఆలయ నిర్మాణాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి తోడ్పడాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అనంతరం దాత లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆలయ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు..

## ఎంపీ ల్యాడ్స్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందించాలి

- పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి గడువులోగా పూర్తి చేయాలి

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: ఎంపీ ల్యాడ్స్ నిధులతో మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, మంజూరైన ప్రతిపాదనలు, పనుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ పనులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరైన పనుల అమలులో అనవసర జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. పెండింగ్ పనుల వివరాల కోసం ప్రజాప్రతినిధులు, ప్రజలు వారాల తరబడి వేచి ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు. పనులు చేపట్టడంలో స్థానిక సమస్యలు, ఇతర కారణాలతో జాప్యం జరుగుతున్నట్లయితే వాటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు లేదా సంబంధిత ఏజెన్సీలు పనులు చేపట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే కారణాలను స్పష్టంగా గుర్తించి, అవసరమైన నోటీసులు జారీ చేయాలని సూచించారు. నిర్ణీత వ్యవధిలో పనులు ప్రారంభించని లేదా పూర్తి చేయని పనులను నిబంధనల మేరకు రద్దు చేసి, ప్రజలకు అత్యవసరంగా అవసరమైన ఇతర అభివృద్ధి పనులకు నిధులను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### - పెండింగ్ వంతెనల పనులపై ప్రత్యేక దృష్టి

ముచ్చుమర్రి ప్రాంతంలో మధ్యలో నిలిచిపోయిన వంతెన పనులపై సమీక్షిస్తూ, బిల్లుల చెల్లింపులు తదితర సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కరించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచించారు. నంద్యాల పట్టణంలోని బీసీ హాస్టల్ భవనాలకు అవసరమైన కొత్త అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన గార్బేజ్ కలెక్షన్ వాహనాలు, ట్రాక్టర్లు తదితర వాహనాల కొనుగోలుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.

### - ఎంపీ ల్యాడ్స్ కింద రూ.14.70 కోట్లతో 197 అభివృద్ధి పనులు : కలెక్టర్ రాజకుమారి

ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి సంవత్సరానికి రూ.490 లక్షల చొప్పున మొత్తం రూ.14.70 కోట్లు నిధులు మంజూరైనట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి వివరించారు. ఇప్పటివరకు 197 పనులను సిఫార్సు చేయగా, 196 పనులకు మంజూరు లభించిందన్నారు. మిగిలిన ఒక పనికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ నుంచి ఫీజిబిలిటీ నివేదిక అందిన అనంతరం మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరైన పనుల్లో 20 పనులు ఎస్సీ ప్రాంతాల్లో, 6 పనులు ఎస్టీ ప్రాంతాల్లో, 170 పనులు ఇతర ప్రాంతాల్లో చేపట్టినట్లు వివరించారు. మంజూరైన 196 పనుల్లో ఇప్పటివరకు 113 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. పనుల అమలులో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 48, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా 58, పంచాయతీరాజ్ పీఐయూ ద్వారా 59, నంద్యాల మున్సిపాలిటీ ద్వారా 2, కోవెలకుంట్ల మున్సిపల్ కమిషనర్ పరిధిలో 6 పనులు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. ఎంపీ ల్యాడ్స్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు పెండింగ్ పనుల కారణాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయి, సంతృప్తికర ధ్రువీకరణ పత్రం అందిన అనంతరమే నిధుల చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సిపిఓ ప్రకాష్, పంచాయతీరాజ్ ఎస్సీ నాగరాజు లు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విజయవాడ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు

**అమృత్--2లో భాగంగా రూ.1200 కోట్లు నగరానికి నిధులు మంజూరు ఎమ్మెల్యే గద్దె**



విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రధాన నగరం అయిన విజయవాడను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు లోని 11వ డివిజన్‌లో స్థానికంగా ఉండే యువత శ్రమదానం చేసిన అభివృద్ధి చేసిన దొంతిరెడ్డి మల్లేశ్వరి నగర పాలక సంస్థ ఉద్యానవనాన్ని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ స్థానికంగా ఉండే యువత అంతా కలిసి శ్రమదానం చేసి పార్కును అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. పార్కుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, దానికి తోడుగా స్థానికంగా ఉండే యువత సహకారం అందించడం సంతోషకరమని కొనియాడారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి కేంద్రం నిధులను మంజూరు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రధాన నగరం అయిన విజయవాడ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో కేంద్రం నిధులను మంజూరు చేస్తోందన్నారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ డ్రైయిన్స్ నిర్మాణానికి అమృత--2 పథకంలో భాగంగా సుమారు రూ.1200 కోట్లును మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులు కేవలం యూజీడి, స్ట్రామ్ వాటర్ పనులకే ఉపయోగించాలని మరొక పనులకు ఈ నిధులు ఖర్చు చేయకూడదని స్పష్టంగా కేంద్రం తెలియజేసిందన్నారు. తూర్పులోని ప్రధాన రహదారులన్ని నిర్మాణం చేశామన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటామని, నీరంతా బుడమేరు కాలువలో కలిసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడిన సమయంలో విజయవాడ నగరాభివృద్ధికి పక్కా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టంగా చెప్పారన్నారు. ఇప్పుడు కేంద్రం మంజూరు చేసిన నిధులతో విజయవాడలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభిస్తోందన్నారు. ఈ ప్రాంతంలో పార్కును అభివృద్ధి చేయడంతో స్థానికంగా ఉండే పెద్దలు, చిన్నారులు, మహిళలు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వాకింగ్ ట్రాక్‌తో పాటుగా మరింత అందంగా ఈ పార్కును తయారుచేసేందుకు ప్రభుత్వం పరంగా తాను సహకారం అందిస్తానని చెప్పారు. శ్రమదానం చేసి పార్కును అభివృద్ధి చేసిన స్థానిక యువకులను గద్దె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ళ రాజేష్, కోనేరు రాజేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, కిలారు శ్రావణ్, పేరేపి ఈశ్వర్, దయాల శిరీష గాంధీ, జాస్తి సురేష్, మాలతి, సి. హెచ్.సుగుణ కోడూరు ఆంజనేయవాసు, పామర్తి కిషోర్, సబ్బినేని పశి, వల్లూరు సాంబశివరావు, దాసరి రవికుమార్, పిచ్చయ్య, రంగారావు, సుబ్రహ్మణ్యం, ఇంకా అనేక మంది స్థానికులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం: పంచాయతీ ఈవో గీత




యాడికి సెప్టెంబర్ 18 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని యాడికి మేజర్ పంచాయతీ ఈవో గీత పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మండల వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణంతో పాటు ఇళ్లను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, సురక్షితమైన తాగునీటిని తీసుకోవడం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణానికి తీసుకొచ్చిన స్వచ్ఛరథం వాహనం యొక్క ప్రాముఖ్యతను, ఉపయోగార్థాలను ఆపరేటర్ చాంద్ బాషా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల వద్దనున్న పాత పుస్తకాలు, వ్యర్థాలను స్వచ్ఛరథం సిబ్బంది సేకరించి, వాటికి బదులుగా విద్యార్థులకు పెన్సిళ్లు, నోట్‌బుక్కులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సచివాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు..



## సెంట్రల్ నియోజకవర్గంలో 4,500 కొత్త పెన్షన్లు మంజూరు

-- అక్టోబర్ మొదటి వారంలో పంపిణీ ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-అజిత్ సింగ్ నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రజల నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ప్రజాదర్బార్ రోజున మాత్రమే కాకుండా ప్రతిరోజూ ఎమ్మెల్యే కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, నిత్యం వందలాది మంది ప్రజలు తమ సమస్యలను తీసుకుని కార్యాలయానికి వస్తుంటారని అన్నారు. ప్రజల సమస్యలను ఓపికగా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతోనే ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో ప్రజలు తమ కార్యాలయానికి వచ్చి వినతులు అందజేస్తున్నారని ఉమా అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, తన సిబ్బందితో పాటు తాను, తన కుమారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వీలైనంత వరకు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఏ సమయంలోనైనా అవసరం వచ్చినప్పుడు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వినతుల్లో అధిక సంఖ్యలో కొత్త వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర సామాజిక భద్రతా పెన్షన్ల కోసం ప్రజలు దరఖాస్తులు అందజేస్తున్నారని ఉమా తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు 4,500 కొత్త పెన్షన్లు మంజూరయ్యాయని, అర్హత పొందిన లబ్ధిదారులకు అక్టోబర్ మొదటి వారంలో కొత్త పెన్షన్లను అందజేయనున్నట్లు బొండా ఉమా తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పెన్షన్ అందని వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, వారి దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. చీణూ కూటమి ప్రభుత్వం పేదలు, వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఉమా తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ప్రజాప్రతినిధిగా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నానని అన్నారు. ప్రజాదర్బార్‌కు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను ఒకే విధంగా పరిగణిస్తూ, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావడం వల్ల వాటి పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయగలుగుతున్నామని అన్నారు. ప్రజల మధ్య ఉండటం. ప్రజల సమస్యలు వినడం. పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేయడం. ఇదే తన రాజకీయ బాధ్యత అని బొండా ఉమా స్పష్టం చేశారు. సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సుఖదుఃఖాల్లో అండగా నిలుస్తానని తెలిపారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## వినాయక చవితి వేడుకలలో పాల్గొన్న పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం



విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-విజయవాడ సెంట్రల్ లోని దుర్గాపురం, బావాజీపేట, అజిత్ సింగ్‌నగర్, డాబాకొట్లు సెంటర్, పాయకాపురం, ఆంధ్రప్రభ కాలనీ, రాజీవ్‌నగర్, కండ్రిక, ప్రకాష్‌నగర్, వాంబే కాలనీ, సీతారాంపురం జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్లను ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ పందిళ్లలో కొలువుదీరిన వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో పాటు, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నానని కోగంటి అన్నారు. అనంతరం నిర్వాహకులను కలిసి అన్న సమారాధన కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహాయంగా రూ.8 లక్షల విలువైన నగదు లేదా బియ్యం విరాళంగా కోగంటి అందజేశారు.వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. అన్న సమారాధన కార్యక్రమాల ద్వారా భక్తులకు సేవ చేయడం అభినందనీయమని సత్యం పేర్కొన్నారు.

## భూ నిర్వాసిత రైతులకు కొత్త నోటిఫికేషన్ జారీ చేసి పరిహారం చెల్లించాలి

**: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**



ఏలూరు సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మండలం చింతలపూడి ఎత్తిపోతలు పథకం కాలువలో భూములు కోల్పోయిన రైతులకు కొత్త నోటిఫికేషన్ జారీ చేసి పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఏలూరులోని అన్నే భవనంలో భూ నిర్వాసిత రైతులకు పరిహారం అంశంపై ఆయన మాట్లాడారు. 2018 నోటిఫికేషన్ ఆధారంగా 2026లో పరిహారం ఇస్తామని చెప్పడం చట్ట విరుద్ధమన్నారు. పరిహారం చెల్లించకుండానే రైతుల పేర్లను రెవెన్యూ భూ రికార్డుల నుండి ఏ విధంగా తొలగిస్తారని ప్రశ్నించారు. గత ఏళ్ళుగా భూములకు ప్రైవేట్ మార్కెట్ విలువ అనేక రెట్లు పెరిగిందని చెప్పారు. రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలి.2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని కోరారు. కొత్త నోటిఫికేషన్ జారీ చేసి ప్రైవేటు మార్కెట్ విలువకు అనుగుణంగా పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## ఎమ్మెస్ బాలసుబ్రమణ్యశర్మ సేవలు చిరస్మరణీయం

**- పొన్నూరు వేంకట శ్రీనివాసులు**



ఒంగోలు, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: సంగీత సాహిత్యాలతో వాగ్గేయకారుడిగా పలు కీర్తనలు రచించి, స్వయంగా గానం చేసిన సంగీత సామ్రాట్ ఎమ్మెస్ బాలసుబ్రమణ్యశర్మ సేవలు చిరస్మరణీయమని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. త్యాగరాజ సేవాసమితి ఆధ్వర్యంలో ఒంగోలు మంగమూరు రోడ్డులోని గాయత్రి మందిరంలో ఎమ్మెస్ బాలసుబ్రమణ్యశర్మ 97వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ.. కర్ణాటక సంగీత రంగంలో విశేషమైన కృషి చేసిన ఎమ్మెస్ బాలసుబ్రమణ్యశర్మ, సంగీత సామ్రాట్ పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణకు సమకాలికుడిగా దేశ, విదేశాల్లో అనేక కర్ణాటక సంగీత కచేరీలు నిర్వహించారని తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య ప్రాజెక్టులో పనిచేసిన సమయంలో 'కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు' అనే అన్నమయ్య సంకీర్తనతో పాటు పలు సంకీర్తనలకు స్వర రచన చేసి చిరకీర్తిని పొందారని చెప్పారు. అప్పటి రాష్ట్రపతి ఆర్. వెంకటరమణి చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డును, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేతుల మీదుగా బీహార్ సంగీత నాటక అకాడమీ అవార్డును అందుకున్నారని వివరించారు.అటువంటి మహోన్నత సంగీత విద్వాంసుడు ఒంగోలులో నివసించడం ఒంగోలు నగరానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన వద్ద శిక్షణ పొందిన అనేకమంది శిష్యులు నేడు కర్ణాటక సంగీత రంగంలో విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. త్యాగరాజ సేవా సమితి అధ్యక్షులు పిన్నంరాజు నరసింహారావు మాట్లాడుతూ.. ఒంగోలులో సంగీత కళాశాలను ఏర్పాటు చేసి దానికి ఎమ్మెస్ బాలసుబ్రమణ్యశర్మ పేరు పెట్టడంతో పాటు, నగరంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా విజయవాడకు చెందిన లంక తేజశ్రీ గాత్ర కచేరీ నిర్వహించారు. ఆమెకు నూజివీడుకు చెందిన జె. చంద్రమౌళి వయోలిన్‌పై, మంగళగిరికి చెందిన శ్రీధర్ మృదంగంపై వాయిద్య సహకారం అందించారు. ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, గాత్ర కచేరీ నిర్వహించిన కళాకారులను త్యాగరాజ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి ముందు త్యాగరాజ స్వామి కాంస్య విగ్రహానికి, ఎమ్మెస్ బాలసుబ్రమణ్యశర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సమితి సెక్రటరీ రామచంద్రుని రాధాకృష్ణ, కోశాధికారి పుల్లేటికుర్తి నాగేశ్వరరావు, ఘోరకవి సంపత్‌కుమార్, అద్దంకి కృష్ణప్రసాద్, యూవీ రత్నం, కమిటీ సభ్యులు మద్దిపాటి భార్గవి, విజయలక్ష్మి, నరసింహాసాయి, మద్దిపాటి యశస్వి తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు సమష్టిగా కృషి చేయాలి ఎమ్మెల్యే గద్దె




విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం తూర్పులోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో గద్దె రామమోహన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని, సమష్టిగా కృషి చేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలి పిలుపునిచ్చారు. ప్రజాదర్బారులోని ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఈ విషయాన్ని, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే గద్దె సూచించారు.

## విద్యార్థుల ఆకాంక్షలు తెలుసుకుని భరోసా కల్పించిన బొండా సిద్ధార్థ



విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-విజయవాడ సెంట్రల్ లోని మాచవరం ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు నిర్వహిస్తున్న 'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ కళాశాల విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు, అభిప్రాయాలు, ఆకాంక్షలను స్వయంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల్లోని విద్యకు మాత్రమే పరిమితం కాకుండా సమాజం, దేశం, ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు, చదువుతో పాటు లోకజ్ఞానం, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.భారతదేశం అనేక భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలతో ప్రపంచంలోనే ప్రత్యేకమైన దేశమని, మన దేశ గొప్పతనాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకెళ్తున్న శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు, దేశ సేవలో ఉన్న మహానుభావుల జీవితాల గురించి తెలుసుకుని వారి నుంచి స్ఫూర్తి పొందాలని సిద్ధార్థ సూచించారు. చీణూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపడుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ లెర్నింగ్, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు అనుగుణమైన విద్యను అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు.విద్యార్థుల కుటుంబాలకు అండగా నిలిచే విధంగా 'తల్లికి వందనం' వంటి కార్యక్రమాల ద్వారా విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, బ్యాగులు, షూస్ వంటి విద్యా సామగ్రి అందించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, ఉపాధ్యాయుల కొరతను అధిగమించడం, బోధనా ప్రమాణాలను పెంచడం, విద్యార్థులకు మెరుగైన అభ్యసన వాతావరణం కల్పించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి అవసరమైన నైపుణ్యాలను అందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులు కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని బొండా సిద్ధార్థ సూచించారు. కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో అవకాశాలు పెరుగుతున్నందున విద్యార్థులు ఇప్పటి నుంచే వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తనకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కష్టపడాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు అమరావతి ఎంతో కీలకమని సిద్ధార్థ తెలిపారు. అమరావతి చరిత్ర, ప్రాధాన్యత, రాష్ట్ర అభివృద్ధిలో దాని పాత్ర, భవిష్యత్తులో ఏర్పడబోయే అవకాశాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. భావితరాలకు మన రాష్ట్ర ప్రత్యేకతను, మన ప్రాంత చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భవిష్యత్ పౌరులుగా ఎదగబోయే విద్యార్థులకు రాజకీయాలపై కూడా అవగాహన అవసరమని సిద్ధార్థ అన్నారు. ఎవరు ఏమి చేస్తున్నారు, ప్రభుత్వాలు ఏ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు అందుతున్నాయి అనే విషయాలను తెలుసుకోవాలని సూచించారు. రాజకీయాలపై అవగాహన అంటే కేవలం పార్టీల గురించి తెలుసుకోవడం మాత్రమే కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగం, ప్రభుత్వ పాలన, ప్రజల హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండటమని తెలిపారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చీణూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్యారంగంలో జరుగుతున్న మార్పులను కూడా బొండా సిద్ధార్థ విద్యార్థులకు వివరించారు, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలను విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సిద్ధార్థ సరదాగా ముచ్చటిస్తూ తన బాల్యం, తాను విద్యను అభ్యసించిన విధానం, ఉన్నత విద్య కోసం అమెరికాలో గడిపిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు, విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విదేశాల్లో చదువుతున్నా, దేశంలో చదువుతున్నా క్రమశిక్షణతో, లక్ష్యసాధనతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని తెలిపారు.భవిష్యత్తులో నేటి విద్యార్థుల్లో ఎంతోమంది కలెక్టర్లుగా, ప్రభుత్వ ఉన్నతాధికారులుగా, శాస్త్రవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా, రాజకీయ నాయకులుగా, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని సిద్ధార్థ అన్నారు. అందుకే ఇప్పటి నుంచే సమాజం, దేశం, ప్రజాస్వామ్యం, సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచ పరిణామాలపై సమగ్ర అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ సమస్యలను, కళాశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను, భవిష్యత్తు అవసరాలను స్వేచ్ఛగా వెల్లడించాలని, యువతకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సిద్ధార్థ తెలిపారు, చదువు, నైపుణ్యం, క్రమశిక్షణ, సామాజిక అవగాహన, దేశభక్తితో ప్రతి విద్యార్థి ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## వియంసి పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ

**- వృత్తిపరమైన ఆరోగ్యం, భద్రతపై అవగాహన**




విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):- విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో, ఔూాం ×అర్‌ఙ్‌వ సాంకేతిక సహకారంతో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులకు సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం కేబీఎన్ కళాశాలలోనిర్వహించారు.కార్యక్రమానికి విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ నిర్మలా గ్లోరీ, ఙామీాం డాక్టర్ గోపాల్ నాయక్, డాక్టర్ అన్నపూర్ణతో పాటు సర్కిల్--1 శానిటరీ సూపర్‌వైజర్లు హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీహెచ్ నిర్మలా గ్లోరీ పారిశుధ్య కార్మికులకు వివిధ రకాల వ్యర్థాలను వేర్వేరు రంగుల బిన్‌లలో ఎలా వేరు చేయాలి, ఆయా బిన్‌లను ఏ విధంగా వినియోగించాలి అనే అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్--1కు చెందిన 150 పారిశుధ్య కార్మికులకు వృత్తిపరమైన ఆరోగ్యం, భద్రత, వ్యక్తిగత రక్షణ పరికరాల (ఞ్రాజు) వినియోగం, సంక్షేమంపై ప్రత్యేకంగా శిక్షణ అందించారు.పారిశుధ్య పనుల్లో ఎదురయ్యే ఆరోగ్య ప్రమాదాలు, సురక్షిత పరిశుభ్రత పద్ధతులు,ఞ్రాజు అవసరం, వివిధ రకాలు, వాటి నిర్వహణ, సరైన విధంగా ధరించడం, తొలగించడం వంటి అంశాలను శిక్షణలో వివరించారు. అదేవిధంగా యాంత్రిక మలబురద తొలగింపు, ఫీకల్ స్లడ్జ్ అండ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్, ప్రాథమిక సూత్రాలు, సురక్షితమైన మలబురద తొలగింపు పద్ధతులు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పై అవగాహన కల్పించారు. వివిధ అంశాలకు సంబంధించి ప్రదర్శనలు, ప్రాక్టికల్ డ్రిల్స్ కూడా నిర్వహించారు. పారిశుధ్య కార్మికులు తమ విధులను మరింత సురక్షితంగా, ఆరోగ్యకరంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.పారిశుధ్య కార్మికుల వృత్తిపరమైన ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని శిక్షణలో పాల్గొన్న కార్మికులకు విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిగత రక్షణ పరికరాల (ఞ్రాజు) కిట్లను పంపిణీ చేశారు. అలాగే, శిక్షణలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులకు జమీాం డాక్టర్ సీహెచ్ నిర్మలా గ్లోరీ, ఙామీాం డాక్టర్ గోపాల్ నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల వల్ల కలిగే వ్యాధులను నిర్మూలిద్దాం




విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-విజయవాడలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించేందుకు ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం దావు బుచయ్య కాలనీ, మధురా నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు దోమల నివారణపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ నగరంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ శాస్త్రీయ పద్ధతుల్లో విస్తృత చర్యలు చేపడుతోందన్నారు. ప్రధాన కాలువల్లో పూడిక తొలగింపు చేపట్టి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా నిరంతర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాక్టర్ ఆధారిత ప్రత్యేక యంత్రాలు, బోట్ల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నామని చెప్పారు.సిబ్బంది చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసి దోమల లార్వా పెరగకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిరంతరం ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ నిర్వహించడంతో పాటు, దోమల లార్వాను ఆహారంగా తీసుకునే గాంబూసియా చేపలను నీటి వనరుల్లో విడిచిపెట్టి జీవసంబంధిత పద్ధతులను కూడా అమలు చేస్తున్నామని వివరించారు. నగరపాలక సంస్థ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో వారానికి ఒకరోజు, ముఖ్యంగా ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించి, ఇంటి లోపల, బయట, డాబాపై మరియు పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.వాడుకలో లేని బకెట్లు, మగ్గులు, తొట్లు, డ్రమ్ములు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు, నీటి నిల్వ ఉండే ఇతర పాత్రలను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా పరిశీలించి వాటిలోని నీటిని పూర్తిగా పారబోయాలని సూచించారు. కేవలం ఐదు నుంచి ఏడు రోజుల పాటు నిల్వ ఉన్న నీటిలోనే దోమల లార్వా వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందువల్ల వారానికి ఒకసారి నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తూ, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా దోమల వ్యాప్తిని శాశ్వతంగా నియంత్రించవచ్చని వివరించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ప్రజల అప్రమత్తత, నగరపాలక సంస్థ చర్యలు కలిసివస్తేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను పూర్తిగా నియంత్రించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ నిరీక్షణరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా విభాగం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ లో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):-పటమట లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించి వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. అనంతరం టీడీపీ డోర్టుడోర్ కార్యక్రమం జరుగుతున్న తీరుపై పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తమ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధన్యత ఇస్తోందన్నారు. కూటమి పార్టీ నాయకులు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. ప్రతి శుక్రవారం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే కార్యాలయాల్లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ఈ ప్రజాదర్బార్లో ప్రజాప్రతినిధులతో పాటుగా అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని, ఆర్థిక పరమైన సమస్యలు అయితే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమం పండుగ వాతావరణలో కొనసాగుతుందని, కూటమి పాలనలో తాము చాలా సంతోషంగా ఉన్నామని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమకు చెబుతున్నారని ఎమ్మెల్యే గద్దె అన్నారు.

# లక్ష విత్తన బంతుల కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు



ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: 'ఒక లక్ష విత్తన బంతులు' కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఇండియన్ కామన్ ఫార్మర్స్ క్లబ్ నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా తేట్టెలపాడు గ్రామంలో మహిళా సర్పంచ్, స్వయం సహాయక సంఘాల మహిళలకు 500 విత్తన బంతులను అందజేశారు. కార్యక్రమానికి మహిళలు, గ్రామస్థులు మంచి స్పందన తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ కామన్ ఫార్మర్స్ క్లబ్ అధ్యక్షుడు, ఆదర్శ రైతు బొమ్మగాని నరసింహారావును గ్రామ సర్పంచ్, స్వయం సహాయక సంఘాల మహిళలు ఘనంగా సన్మానించారు.

### - విద్యార్థులకు వృత్తి మార్గదర్శనం

తేట్టెలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వృత్తి విద్య, భవిష్యత్ అవకాశాలపై మార్గదర్శక కార్యక్రమం నిర్వహించారు. విత్తన బంతుల ప్రాముఖ్యత, వాటి తయారీ, పర్యావరణ పరిరక్షణలో వాటి ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో 300 విత్తన బంతులను తయారు చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావుతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### - పైనంపల్లి పాఠశాలలోనూ కార్యక్రమం

పైనంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వృత్తి మార్గదర్శక కార్యక్రమంతో పాటు విత్తన బంతుల తయారీ, వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో 250 విత్తన బంతులను తయారు చేయించారు. ఈ సందర్భంగా 'అమ్మ పేరు మీద మొక్క నాటడం' అనే ప్రత్యేక కార్యక్రమం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పార్థసారథి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో పర్యావరణంపై అవగాహన

బీరోలు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వీరాస్వామి ఆధ్వర్యంలో సుమారు 200 మంది విద్యార్థులకు వృత్తి మార్గదర్శక కార్యక్రమం నిర్వహించారు. అలాగే జల్లేపల్లి ప్రధానమంత్రి ఉన్నత పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు వృత్తి మార్గదర్శకంతో పాటు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే పరిస్థితులను ఎదుర్కొనేందుకు మనం ఏ విధంగా సహకరించాలి, పర్యావరణ పరిరక్షణలో విత్తన బంతుల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు విత్తన బంతుల తయారీ విధానం, వాటిని ఖాళీ ప్రదేశాల్లో వేయడం ద్వారా మొక్కల పెరుగుదలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ సర్పంచ్‌లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, ప్రతి ఒక్కరికీ ఇండియన్ కామన్ ఫార్మర్స్ క్లబ్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# 14 నుంచి 29 వరకు రోగి భద్రత వారోత్సవాలు

**డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ రామారావు**



ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: జిల్లాలో రోగి భద్రత ( పేషంట్ సేఫ్టీ) వారోత్సవాలు 14-09-2026 నుండి 29-09-2026 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, ఇతర ఆరోగ్య సంస్థల్లో రోగుల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, వైద్య సేవల సమయంలో సంభవించే అనుకోని ప్రమాదాలను నివారించడం, భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది రోగి గుర్తింపు, సరైన మందుల వినియోగం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, శస్త్రచికిత్స భద్రత, సురక్షితమైన రక్త మార్పిడి, వైద్య పరికరాల సురక్షిత వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ డి. రామారావు సూచించారు. అలాగే, ఆసుపత్రుల్లో చేతుల పరిశుభ్రత పాటించడం, బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహించడం, మందుల విషయంలో అప్రమత్తంగా ఉండటం, రోగులకు మరియు వారి సహాయకులకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా అందించడం ద్వారా రోగి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. ప్రతి ఆరోగ్య సంస్థలో పేషంట్ సేఫ్టీకి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, సిబ్బందికి శిక్షణ, పోస్టర్లు/కరపత్రాల ద్వారా ప్రచారం మరియు ఇతర ఐఈసి కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. "రోగి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత -- సురక్షితమైన వైద్య సేవలే నాణ్యమైన వైద్య సేవలకు పునాది" అని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు పేర్కొన్నారు.

# అంబేద్కర్‌పై అభ్యంతరకర రచనలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



మాచర్ల, సెప్టెంబర్ 18: ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 18; నేటి శుభోదయ: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు, రచనలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని, సామాజిక సమానత్వం, పౌర హక్కులు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని నాయకులు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర సామాజిక వర్గాల హక్కులు, రిజర్వేషన్లు, ప్రజాస్వామ్య హక్కులపై అంబేద్కర్ చేసిన కృషిని వారు గుర్తుచేశారు. అంబేద్కర్ వ్యక్తిత్వం, రాజ్యాంగంపై తప్పుడు లేదా అభ్యంతరకర విషయాలను ప్రచారం చేయడం సామాజికంగా ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొంటూ, సంబంధిత రచనలు, వ్యాఖ్యలపై అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు. చట్టవిరుద్ధమైన అంశాలు ఉన్నట్లు తేలితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అభిప్రాయ భేదాలను చట్టబద్ధమైన మార్గాల్లోనే వ్యక్తం చేయాలని, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు జార్జి, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కుక్కమూడి ప్రసాద్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గురజాల అప్పారావు, సీనియర్ దళిత నాయకుడు కడియం అన్నారావు, మాల మహానాడు మాచర్ల పట్టణ అధ్యక్షుడు బొమ్మల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు సీఎం సహాయ నిధి అండ



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 18; నేటి శుభోదయ : అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. వైద్య ఖర్చుల భారంతో సతమతమవుతున్న పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. శుక్రవారం మాచర్ల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్సకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో కుటుంబ పెద్దలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న సమయంలో వైద్య ఖర్చులు భరించడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతోందని ఎమ్మెల్యే అన్నారు. అలాంటి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తాన్ని లబ్ధిదారులు తమ వైద్య చికిత్సకు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# "పెంటపాడు మండలంలో రూ.38.50 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం"



పెంటపాడు సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ) పెంటపాడు మండలంలోని ముదునూరు, ఆకుతీగపాడు, రావిగుంట హామ్లెట్, కే.పెంటపాడు గ్రామాల్లో రూ.38.50 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. పెంటపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ అభివృద్ధి పనులను పెంటపాడు ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి ప్రారంభించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు జనసేన మండల అధ్యక్షులు పుల్లా బాబి, మైలవరపు పెదబాబు, ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు మెంబర్ కశిరెడ్డి మధులత, వైస్ ఎంపీపీ కొణతాల వెంకటరావు, బుద్దన ధనరాజు, గంధం సతీష్, ఎంపిటిసి సభ్యులు పొట్ల ఏడుకొండలు, బీజేపీ మండల అధ్యక్షులు దత్తు ప్రసాద్‌తో పాటు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీడీవో ఎం.వెంకటేష్ తదితర అధికారులు పాల్గొని అభివృద్ధి పనుల వివరాలను పరిశీలించారు.

# చట్టిలో విగ్నేశ్వర మండపం వద్ద ఘనంగా కుంకుమ పూజ



చింతూరు, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లా చింతూరు మండలం చట్టిలోని ప్రధాన కూడలి వద్ద విగ్నేశ్వర నవరాత్రులు పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించిన పండితులు వలబోజుల మహేశ్వర శర్మ. అల్లూరిసితారామరాజు ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ఈరోజు సాయంకాలం సమయం లో విగ్నేశ్వర,లలితదేవి దేవతల అష్టోత్తర శతణామవలళి, కుంకుమపూజ విశేషంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మహిళలు విశేష పూజలు నిర్వహించారు. రమేష్ చౌదరి, బెజ్జంకి ఈశ్వరచారి, యశోద,లక్ష్మి,లావణ్య,రాధిక, ఆశరాణి,శృతి,ప్రియాంక,విజయలక్ష్మి,శ్రీనివాస్, చెర్రీ తదితర విగ్నేశ్వర భక్తులు భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించడం జరిగింది.

# గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా ఎంపీ బాలశౌరి జన్మదిన వేడుకలు

**-పేదలకు పండ్ల పంపిణీ.. ఆసుపత్రి అభివృద్ధికి ఎంపీ సహకారం అభినందనీయం**



గుడివాడ, సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి జన్మదినాన్ని పురస్కరించుకుని గుడివాడ పట్టణంలోని పలు సెంటర్లలో శుక్రవారం ఉదయం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జనసేన నాయకులు, వీర మహిళలు, కూటమి నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఎంపీ బాలశౌరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎంపీ బాలశౌరి సహకారంతో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సీటీ స్కాన్ ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ఎంపీ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి అభివృద్ధికి మరింత సహకారం అందించాలని ఆకాంక్షించారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీ బాలశౌరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరాదేవి, వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

# ప్రతి శాఖకు ప్రజల నుంచి 5 స్టార్ రేటింగ్ లక్ష్యం

**అధికారులకు ఎమ్మెల్యే రాము టార్గెట్**
**-సేవలందించడమే కాదు, ప్రజలు సంతృప్తి చెందాలి....అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే స్పష్టీకరణ**
**-రోడ్లు, తాగునీరు, వైద్యం, విద్య, పారిశుధ్యంపై గ్రామాలు, అర్బన్ వార్డుల వారీగా సమీక్ష.**
**-104 సర్వీసుల్లో వైద్యులు గ్రామాలకు వెళ్లడం లేదన్న ఆరోపణలపై ఆరా..గోల్డెన్ అవర్స్ లోనే వైద్యం అందాలని సూచన**
**-పి. జి. ఆర్. ఎస్. ఫిర్యాదులపై నిరంతర పర్యవేక్షణ... పరిష్కారం తర్వాత ఫిర్యాదుదారుడికి సమాచారం ఇవ్వాలి**
**-ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించండి...ఎమ్మెల్యే రాము కీలక సూచనలి**



గుడివాడ, సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: ప్రజా సంతృప్తే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సేవల్లో మరింత మెరుగుదల రావాలనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పిజిఆర్ఎస్ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వద్దని అధికార యంత్రంగానికి ఆయన సూచించారు. గుడివాడ ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వ శాఖలు అందిస్తున్న సేవలు, ఆయా శాఖల పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ ఐవీఆర్ఎస్ సర్వే నివేదికలను సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఆర్డీవో బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్‌తో కలిసి ఎమ్మెల్యే రాము శాఖల వారీగా సర్వే ఫలితాలను పరిశీలించారు. గ్రామాలు, పట్టణంలోని అర్బన్ వార్డుల వారీగా ప్రజలకు అందుతున్న సేవలు, ప్రజల సంతృప్తి స్థాయిని సమీక్షించారు. రోడ్లు, గుంతలు, భూ సమస్యలు, తాగునీరు, వైద్యం, విద్య, ఇరిగేషన్, పారిశుద్ధ్యం, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ సేవలపై ఎమ్మెల్యే రాము అధికారులతో చర్చించారు. కొన్ని శాఖల సేవలపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం కావడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విభాగాల వారీగా మారిన, మారబోతున్న నిబంధనలు, వాటి అమలుకు సంబంధించిన అంశాలను ఆర్డీవో బాలసుబ్రమణ్యం ఎమ్మెల్యే రాముకు వివరించారు. ప్రజల నుంచి పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార పరిస్థితిపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాకుండా.. వారు సంతృప్తి చెందేలా సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం లక్ష్యంగా ఉండాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఒక సమస్య పరిష్కరించిన తర్వాత ఆ విషయాన్ని సంబంధిత ప్రజలకు తెలియజేయాలని, పరిష్కారం కావడంలో ఆలస్యం జరుగుతుంటే అందుకు గల కారణాలను కూడా వారికి అర్థమయ్యేలా వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురయ్యే అనుభవం కూడా ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాన్ని ప్రభావితం చేస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఇకపై కార్యాలయాలకు వచ్చే ప్రజలతో అధికారులు, సిబ్బంది మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సమస్య పరిష్కారం కాకపోయినా.. దానికి గల సాంకేతిక లేదా నిబంధనాపరమైన కారణాలను స్పష్టంగా వివరించాలని చెప్పారు. ఐవీఆర్ఎస్ సర్వే నివేదికల్లో కింది స్థాయిలో ఉన్న శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాము ప్రత్యేకంగా మాట్లాడారు. పనితీరును మెరుగుపరచుకోవాలని, ప్రజల్లో అసంతృప్తికి కారణాలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అధికారి తన పరిధిలోని గ్రామాలకు వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడాలని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజల్లో అసంతృప్తి ఉన్న గ్రామాల్లో ప్రత్యేకంగా పర్యటించి పరిస్థితిని స్వయంగా తెలుసుకోవాలని సూచించారు. ప్రతి శాఖకు సంబంధించి గ్రామాలు, అర్బన్ వార్డుల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించి, తీసుకున్న చర్యలు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలతో పక్కా రివ్యూ నివేదికలు అందించాలని ఎమ్మెల్యే రాము నియోజకవర్గ పరిధిలోని అధికార యంత్రంగానికి స్పష్టం చేశారు.

### తాగునీటికి అత్యంత ప్రాధాన్యం

నియోజకవర్గంలో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే రాము అధికారులను చెప్పారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ తాగునీటి చెరువుల్లో నీరు పుష్కలంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నీటి సరఫరా వ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాగునీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు చెప్పారు.

### గ్రామాల్లోనే మెరుగైన వైద్య సేవలు

104 సర్వీసుల్లో వైద్యులు గ్రామాలకు వెళ్లడం లేదనే ఆరోపణలు వస్తున్నాయని వైద్య అధికారుల దృష్టికి ఎమ్మెల్యే రాము తీసుకువచ్చారు. మారుమూల ప్రాంతాల నుంచి గుడివాడకు వైద్యం కోసం వచ్చే సమయంలో విలువైన సమయం వృథా అవుతుందని, అత్యవసర పరిస్థితుల్లో ఈ సమయం కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా హార్ట్‌ఎటాక్ వంటి అత్యవసర సమస్యలు ఎదురైనప్పుడు గోల్డెన్ అవర్స్‌లోనే వైద్య సహాయం అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామాల్లోనే ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు తొలి స్థాయిలో వైద్య సేవలు అందించే ఆర్ఎంపీలకు అవసరమైన శిక్షణ అందించే అంశాన్ని కూడా పరిశీలించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ప్రజలకు ఉపయోగపడే మంచి ప్రాజెక్టును సిద్ధం చేస్తే తాను స్పాన్సర్లను తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే రాము సూచించారు.

### ప్రతి శాఖకు ప్రజల నుంచి 5 స్టార్ రేటింగ్ లక్ష్యం

ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఎంత కష్టపడినా ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యం, అధికారులు, సిబ్బంది కృషి లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం సాధ్యం కాదని ఎమ్మెల్యే రాము అన్నారు. అందువల్ల ప్రతి ప్రభుత్వ శాఖకు ప్రజల నుంచి 5 స్టార్ రేటింగ్ వచ్చేలా అధికారులు పనిచేయాలని సూచించారు. సర్వేలో అత్యల్ప శాతం నమోదైన శాఖల అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి, లోపాలను గుర్తించి పనితీరును మెరుగుపరచాలన్నారు. సమావేశం ఆసాంతం ఎమ్మెల్యే రాము అధికారులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూనే ప్రజా సమస్యల పరిష్కారంలో ఎక్కడా రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వంపై సానుకూల అభిప్రాయం కలిగేలా సేవల నాణ్యతను పెంచాలని సూచించారు.

### పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై నిరంతర పర్యవేక్షణ.

సచివాలయ స్థాయి నుంచి పీజీఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలు, ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయా లేదా, పరిష్కారం కాకపోతే అందుకు కారణాలు ఏమిటి అనే వివరాలతో కూడిన నివేదికలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే రాము అధికారులకు స్పష్టంగా చెప్పారు. ఫిర్యాదు స్వీకరించడం దగ్గరే బాధ్యత ముగియదని, దాని పరిష్కారం వరకు పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. సమస్య పరిష్కారమైన తర్వాత సంబంధిత ఫిర్యాదుదారుడికి సమాచారం అందేలా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొని, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, సమస్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని ఆర్డీవో బాలసుబ్రమణ్యం అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పరిష్కారం సాధ్యం కాని సమస్యల విషయంలో కారణాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడం ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం, సంతృప్తి పెంచాలని సమావేశంలో నిర్ణయించారు. సమీక్షా సమావేశంలో ఏపీ ఎస్ డబ్ల్యు సి చైర్మన్ రావి వెంకటేశ్వరావు, నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ, మండల పరిషత్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, దేవాదాయ శాఖ, ఇరిగేషన్, డ్రైనేజీ, ఏపీఎస్ఆర్టీసీ, పీహెచ్సీ, యుపిహెచ్సి,విద్యుత్ శాఖ, అధికారులు, అగ్నిమాపక, ఐసిడిఎస్, వెలుగు తదితర ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక**




అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 18 నేటి శుభోదయ : ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.పుట్టపర్తి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆమె ప్రతి సమస్యను స్వయంగా విని వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజల సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా, సమస్యలపై స్పందించి నిర్ణీత సమయంలో పరిష్కారం చూపేలా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు.

# సంతాన గణపతిగా విఘ్నేశ్వరుడు..!



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 18 ;నేటి శుభోదయ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం విఘ్నేశ్వరుడు సంతాన గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం సమీపంలోని చిన్న రామాలయం వద్ద శ్రీ సీతారామ గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు.సంతాన గణపతి అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వినాయక మండపాన్ని ఇరువైపులా రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించడంతో పరిసర ప్రాంతం ప్రత్యేక శోభను సంతరించుకుంది.ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 'డాన్స్ బేబీ డాన్స్' పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో నిర్వాహకులు బత్తెనపాటి వాసవిదత్, ఒరుగంటి పురుషోత్తం, జాజుల నాగరాజు, వేముల భార్గవ్, చంద్రపట్ల సాయి, రంగ కేదార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు ఎన్ని ఉన్నాయి

**– లబ్ధిదారులు ఎంత మంది..**

**– ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ అపూర్వ**



ఖమ్మం, నేలకొండపల్లి, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: ప్రభుత్వ స్థలాలు ఎన్ని ఉన్నాయి. ఎక్కడెక్కడ ఉన్నాయి. ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారని క్షేత్ర స్థాయిలో డిప్యూటీ కలెక్టర్ అపూర్వ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. ఆదేశాల మేరకు శుక్రవారం మండలం లోని మోటాపురం, సదాశివాపురం, రామచంద్రాపురం గ్రామాలలో పర్యటించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలకు అనువుగా ఉన్నాయా లేదా లని క్షేత్ర స్థాయిలో పరిశీలంచారు. గ్రామాల వారీగా ఖాళీ స్థలాలు, లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలను రెవిన్యూ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు."లబ్దిదారుల సంఖ్య ను బట్టి ఇండ్ల స్థలాలు ఇస్తారా, లేదా ఎన్ని గజాలుఇస్తారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థలం తక్కువగా ఉండి, లబ్ధిదారులు ఎక్కువగా ఉంటే ఎలా నిర్ణయిస్తారని, లబ్ధిదారులను గుర్తించారా లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఆలస్యం మధుసూధన్ రావు, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా కోసం రోడ్డు, దుకాణాల మూసివేత తగదు



కోదాడ, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ : కోదాడలో జాబ్ మేళా నిర్వహణ సందర్భంగా ఈ నెల 19న శనివారం నాడు ఖమ్మం క్రాస్ రోడ్ నుండి శ్రీరంగాపురం స్టేజి వరకు ప్రధాన రహదారిపై ఉన్న దుకాణాలతో పాటు వాహనాల రాకపోకలను నిషేధించే ఆలోచనను నిర్వాహకులు తక్షణమే విరమించు కోవాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే సదుద్దేశ్యంతో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోదాడలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయం అని ప్రశంసించారు . కాని జాబ్ మేళా పేరుతో రోడ్ల నిండా ఫ్లెక్సీలు కట్టి, మైకులతో హోరెత్తిస్తుండటంతో పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని విమర్శించారు. పైగా నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించే వేదిక ఉన్నందున ఖమ్మం క్రాస్ రోడ్ నుండి శ్రీరంగాపురం స్టేజి వరకు ప్రధాన రహదారిపై వ్యాపారం చేసుకొంటున్న వందలాది దుకాణాలను మూసి వేయించాలనే ఆలోచనను విరమించుకొని, దుకాణాలను యధావిధిగా తెరిచేందుకు అనుమతించాలని, అదేవిధంగా ప్రధాన రహదారిపై రోజూలాగానే వాహనాల రాకపోకలను సైతం అనుమతించాలని జాబ్ మేళా నిర్వాహకులకు విజ్ఞప్తి చేసారు.లేనియెడల వేల సంఖ్యలో ప్రజలు, వ్యాపారస్తులు ఇబ్బందులకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేసారు.

# యాడికిలో అప్రకటిత విద్యుత్ కోతలు: పవర్ లేక ప్రజల విలవిల!



యాడికి సెప్టెంబర్ 18 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా తీవ్ర అధ్వానంగా తయారైంది. ప్రతి కాలనీలోనూ, వీధి వీధిలోనూ తీవ్రమైన హై, లో వోల్టేజ్ సమస్యలు తలెత్తుతుండటంతో వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిలకడలేని విద్యుత్ సరఫరా కారణంగా ఇళ్లలోని ఫ్యాన్లు, ఫ్రిజ్లు, టీవీలు, మోటార్లు వంటి విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు కాలిపోతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యుత్ సమస్యల వల్ల ముఖ్యంగా చేనేత కార్మికులు, చిన్న తరహా వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. మగ్గాలపై ఆధారపడిన కుటుంబాలు ఉపాధి కోల్పోతుండగా, వ్యాపార సముదాయాలు గంటల తరబడి చీకట్లో మగ్గుతున్నాయి. ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేదా సమాచారం ఇవ్వకుండానే అధికారులు విద్యుత్ కోతలు విధిస్తుండటంతో, కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక వినియోగదారులు అయోమయ స్థితిని ఎదుర్కొంటున్నారు. మరోవైపు, పవర్ కట్ అయిన సమయాల్లో సరఫరా ఎప్పుడు వస్తుందో తెలుసుకుందామని కాలనీవాసులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ఎన్నిసార్లు ఫోన్లు చేసినా సరైన స్పందన రావడం లేదని వాపోతున్నారు. కనీసం ఫోన్ ఎత్తి సమాధానం చెప్పే నాథుడే కరువయ్యాడని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యాడికిలో కరెంట్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, నాణ్యమైన విద్యుత్ అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు..

# ఆటల్లో సత్తా.. విద్యార్థులకు పట్టా

**10వ తరగతి క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం..**

**రూ.50 వేల విలువైన బహుమతులు**




పులిచెర్ల, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ):2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక క్రీడా పోటీలు శుక్రవారం పులిచెర్ల మండలంలోని కొల్లూరు పాఠశాలలో ముగిశాయి. విజేతలకు రూ.50 వేల విలువైన బహుమతులు, క్రీడా దుస్తులు, ట్రోఫీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, మండల విద్యాశాఖాధికారులు సిద్ధరామయ్య, పోకల తాతయ్య పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. బహుమతులకు సహకరించిన పులిచెర్ల ఎంపీపీ డి.సురేంద్రనాథ్‌రెడ్డిని శాలువా, ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల పెంపొందుతాయని తెలిపారు. 10వ తరగతి పరీక్షల్లోనూ మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పోటీలను సమర్థంగా నిర్వహించిన విద్యాశాఖ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు పాఠశాల హెచ్‌ఎం ప్రేమతి శ్రావణి, మండలంలోని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**భవిష్యత్తులో పర్యావరణాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్ తరాలకు పెను ప్రమాదం**

**పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి**




అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ఎన్‌జీసీ కోఆర్డినేటర్ నీలకంఠ అన్నారు. అనంతపురం ఉపాధ్యాయ భవన్‌లో గ్రీన్ టీచర్లకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, గ్రీన్ క్లబ్‌లను చురుగ్గా నిర్వహించాలని తెలిపారు.కార్యక్రమంలో ఎన్జిసి జిల్లా ఎన్‌జీసీ కోఆర్డినేటర్ కావూరి విజయ్ కుమార్, అనంతపురం క్లస్టర్ కోఆర్డినేటర్ రవికుమార్, శైలజ, ప్రేమనాథరెడ్డి , అనంతపురం కళ్యాణ్ దుర్గం గుంతకల్లుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు 16 మండలాల నుంచి విచ్చేసిన పర్యావరణ పరిరక్షకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ల దరఖాస్తుకు ముగిసిన గడువు...

**అర్హత ప్రామాణికంగా ఎంపిక ప్రక్రియ**

**నేటి చివరి రోజు నాటికి నూతన పింఛన్ల కొరకు ఆన్లైన్లో అందిన దరఖాస్తులు 67134**

**కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలనను గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: జిల్లాలో కొత్త పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసే సమయానికి ఆన్‌లైన్‌లో మొత్తం 67,134 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.సచివాలయ సిబ్బంది కొత్త పెన్షన్ దరఖాస్తుల భౌతిక పరిశీలనను సెప్టెంబర్ 21 నాటికి పూర్తి చేయాలి. తహశీల్దార్లు ఒంటరి మహిళా పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి, సెప్టెంబర్ 21 నాటికి ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్లకు పంపాల్సి ఉంటుంది.సంబంధిత జిల్లా స్థాయి అధికారులు వృత్తి ఆధారిత పెన్షన్ దరఖాస్తుల ధ్రువీకరణను సెప్టెంబర్ 21 నాటికి పూర్తి చేయాలి.మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తమ లాగ్ ఇన్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పెన్షన్లు 24 తేదీలోపు తప్పని సరిగా పరిశీలించి అర్హత మేరకు ధృవీకరించి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర స్థాయి అధికారులకు 24 తారీకు లోపు పంపవలసి ఉంటుంది.అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడికీ అన్యాయం జరగకుండా, నిర్దేశిత గడువులోగా అన్ని ప్రక్రియలు పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# 48వ డివిజన్‌లో ఘనంగా కుంకుమ పూజ

**– భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు**



ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: స్థానిక 48వ డివిజన్‌లోని ఎఫ్‌సీఐ గోడౌన్ సమీపంలో వినాయక చవితి సందర్భంగా కుంకుమ పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. అల్లే సాయి కిరణ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహిళా భక్తుల కోసం కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలో పాల్గొన్న ప్రతి మహిళా భక్తురాలికి అల్లే సాయి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అందమైన ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాధు రమేష్ రెడ్డి హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సాధు రమేష్ రెడ్డి, అల్లే సాయి కిరణ్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం భక్తి, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అల్లే సాయి కుటుంబ సభ్యులు, మహిళా భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పద్మావతి నగర్, సారథి నగర్ ప్రాంతాలలో
# ఘనంగా వినాయక చవితి అన్నదానం



ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ మరియు సారథి నగర్ ప్రాంతాలలో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక యువకులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు అల్లే సాయి కిరణ్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. వారు తొలుత వినాయకుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి స్వయంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సుమారు 2000 మందికి పైగా భక్తులకు మహాప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అల్లే సాయి కిరణ్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ప్రజలలో ఐక్యతను, సద్భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు డివిజన్లో శాంతియుత వాతావరణాన్ని, పరస్పర సహకారాన్ని మరింత బలపరుస్తాయని కొనియాడారు. భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొడాలి నాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు.

**వైఎస్సార్‌సీపీలో చేరిన వ్యాపారవేత్త బొప్పన రామచంద్రరావు ( రాము ).**

**రాముతో పాటు పార్టీలో చేరిన గుడ్లవల్లేరు మండలం పెంజంద్ర గ్రామ యువత.**



గుడ్లవల్లేరు, సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: మాజీ మంత్రి కొడాలి నాని సమక్షంలో ప్రముఖ వ్యాపారవేత్త బొప్పన రామచంద్రరావు వైయస్సార్సీపిలో చేరారు. ఆయనతో పాటు గుడ్లవల్లేరు మండలం పెంజంద్ర గ్రామానికి చెందిన పలువురు యువకులు పెద్దఎత్తున పార్టీ లో చేరారు. పుట్టినరోజు నాడు పార్టీలో చేరిన బొప్పన రామచంద్రరావుకు మాజీ మంత్రి కొడాలి నాని ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మరియు అనేక వర్గాలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంలా కాకుండా, కేవలం కొన్ని వర్గాల ప్రయోజనాలకే మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నించినా, నిలదీసినా వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీలో యాక్టివ్‌గా ఉండే వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసుల బలం, అధికార బలంతో గెలవాలని అధికార పక్షం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బీజేపీ ఆశీస్సులతోనే తెలుగుదేశం, జనసేన పార్టీలు మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నాయని కొడాలి నాని విమర్శించారు.అనంతరం బొప్పన రామచంద్రరావు (రాము) మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు 'వెన్నుపోటు' పార్టీ చేస్తున్న మోసాలు, అరాచకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే తాను వైఎస్సార్‌సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాలు తదితర సంక్షేమ పథకాలు ఎలాంటి వివక్ష లేకుండా నేరుగా అందాయని గుర్తుచేశారు. కానీ, నేడు అధికారంలో ఉన్న 'వెన్నుపోటు' పార్టీ మాత్రం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.ప్రజల సంక్షేమం కోసం కాకుండా, కేవలం తమ సొంత నాయకుల స్వార్థ సంక్షేమం కోసమే పథకాలను మారుస్తూ, రాష్ట్ర ప్రజలను నిత్యం మోసం చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధిని, నేటి కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిస్తామని రాము తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండలం పార్టీ అధ్యక్షుడు శాయన రవి, పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, యువజన విభాగం అధ్యక్షుడు గుదే రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, నందివాడ ఎంపీపీ ఆదాము, కందుల నాగరాజు, కొంకితల ఆంజనేయ ప్రసాద్, కలపాల కిరణ్, కాకొళ్ళ ప్రసాద్, గంట శ్రీను, సింహాద్రి రాంబాబు, చింత నాని, తోట సాయి, జ్యోతుల మణికంఠ, గణేష్, తుళ్ళిమిల్లి ఏషయ్య, ఖాదర్ బెగ్, జీఎస్టీ భాష, కాజా, రమేజా, కళావతి, మిరియాల బాబు రాజేంద్ర ప్రసాద్, పడమట సుజాత, కూరాడ పార్టీ అధ్యక్షుడు శాయన దుర్గాప్రసాద్, కుందేటి ఫణి, కుంచపర్తి సాయి,యార్లగడ్డ మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ పాగోలు రాఘవులు, ఎస్టీ విభాగం అధ్యక్షుడు ధారావత్ వెంకటేశ్వర రావు, కొడాలి శివ, పిన్నమనేని రాఘవేంద్రరావు, లింగవరపు నవీన్,లింగం జాన్ బెన్నీ , మామిడికొళ్ళ పార్టీ అధ్యక్షుడు చావా కిషోర్, గాదెపూడి అప్పినీడి నాంచారయ్య, బొడ్డు ఏసుపాదం, కమ్మిలి నాంచారయ్య, పడమట నాంచారయ్య, మద్దాల గణేష్, కొడాలి సుధాకర్, కొడాలి రవితేజ, పామర్తి రామ్మోహన్, మంటాడ చలమయ్య, ఇక్బాల్, కాశీ , సన్నీ , ఈడే వెంకట ప్రసాద్, ఈడే శ్రీనివాసరావు, అశోక్,భాషా, కాటూరి వినోదరావు, వీరాబతిన రవి,నత్తా నరేష్, పొట్ల ప్రవీణ్ గారు, షారూక్ ఖాన్, నసరత్ ఖాన్ గారు, ఖలీల్, భార్గవ్, గుమ్మడి నాగరాజు, సయ్యద్, రెమల్లి డేవిడ్ స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని పార్టీలోకి కొత్తగా చేరిన బొప్పన రామచంద్రరావుకు మరియు కార్యకర్తలకు ఘనంగా సాదర స్వాగతం పలికారు.



# ఎంపీపీకి జన్మదిన శుభాకాంక్షలు




పులిచెర్ల, సెప్టెంబర్ 18 (నేటి శుభోదయ): పులిచెర్ల మండల ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి జన్మదినం సందర్భంగా నేటి శుభోదయ పత్రిక పులిచెర్ల మండల విలేకరి తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన జీవితం గడపాలని, ప్రజా జీవితంలో మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీనివాసనగర్ బాధితులకు బిగ్ రిలీఫ్

## 15 రోజుల పాటు ఇళ్ల కూల్చివేతలపై హైకోర్టు స్టే

ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: సీపీఎం చేపట్టిన ఊపిరిపోసే చట్టబద్ధమైన పోరాటంతో శ్రీనివాసనగర్ బాధితులకు తాత్కాలిక ఊరట లభించింది. బాధితుల తరఫున సీపీఎం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం, రాబోయే 15 రోజుల పాటు ఎలాంటి బలవంతపు ఇళ్ల తొలగింపు చర్యలు చేపట్టకూడదని ఆదేశిస్తూ ఊరటనిచ్చే ఉత్తర్వులు జారీ చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ శుక్రవారం వెల్లడించారు. గతంలో టింబర్ డిపోల అసోసియేషన్ వేసిన కేసుతో సీపీఎం దాఖలు చేసిన పిటిషన్‌కు ప్రత్యక్ష సంబంధం ఉందని హైకోర్టు పరిశీలనలో తేలిందని వారు పేర్కొన్నారు. రెండు విభిన్న పిటిషన్లలో పరస్పర విరుద్ధమైన ఆదేశాలు రాకుండా చూడాలంటే రెండింటినీ కలిపే విచారించాల్సి ఉంటుందని, ఇందుకుగాను గౌరవ ప్రధాన న్యాయమూర్తి పరిపాలనా అనుమతులు తప్పనిసరి అని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. ఈ పరిపాలనా ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధితులకు రక్షణగా 15 రోజుల పాటు ఎలాంటి బలవంతపు కూల్చివేతలు లేదా ఇళ్ల తొలగింపు చర్యలు చేపట్టవద్దని అధికారులను కోర్టు ఆదేశించినట్లు తెలిపారు. తమ పార్టీ ఒకవైపు క్షేత్రస్థాయిలో ఉధృతమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే, మరోవైపు బాధితుల హక్కుల రక్షణ కోసం న్యాయపోరాటాన్ని ఎంచుకుందని తెలిపారు. శ్రీనివాసనగర్ బాధితులందరికీ సంపూర్ణ న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటాన్ని విడవకుండా కొనసాగిస్తామని సీపీఎం నాయకులు స్పష్టం చేశారు.

## టీం ఏకదంతా వారి

## లక్ష్మీ గణపతిని దర్శించుకున్న కొత్వాల దంపతులు

**– కోటి యాభై లక్షలతో లక్ష్మి గణపతి అలంకరణ**



ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: పాల్వంచ మార్కెట్ హై స్కూల్ రోడ్ లోని టీం ఏకదంత వారి ఆధ్వర్యంలో నిర్వహింస్తున్న శ్రీ మహా గణపతి నవరాత్రి మహోత్సవములలో భాగంగా శుక్రవారం ఒక కోటి యాభై లక్షల వ్యయంతో లక్ష్మీ గణపతి అలంకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

## దైవశిల్పి విశ్వకర్మ జయంతి సందర్భంగా పాల్వంచ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల దంపతులు**

**సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం ప్రారంభించిన కొత్వాల**



ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: దైవశిల్పి శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ మహాయజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవాలయం ప్రధాన అర్చకులు పెద్దోజు నాగాచార్యులు, అరిగే శశాంకాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి మూల మంత్రోచ్ఛారణ తో హోమం, మహాగణపతి పూజ, మండపారాధన, మహానైవేద్యం వంటి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



సృష్టికి ఆద్యుడు విశ్వకర్మ : కొత్వాల

సృష్టి నిర్మాణానికి ఆద్యుడు శిల్ప కళలకు మూలపురుషుడు దైవశిల్పి, సకల కళలకు మూలపురుషుడు విశ్వకర్మ అని కొత్వాల అన్నారు.

– సుమారు వెయ్యి మందికి అన్నదానం

ఈ సందర్భంగా సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాన్ని కొత్వాల దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాపర్తి వెంకటా చారి, నాంపల్లి వేణుగోపాలాచారి, జుజ్జూరి ప్రభాకరాచారి గోల్డ్ రవి మోగిలోజు సీతారామాచారి కాసర్ల రామారావు నాయకులు చింతా నాగరాజు దారా చిరంజీవి కొమర్రాజు విజయ్, సాంబయ్య, ధనలక్ష్మి గోల్డ్ రాము, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళ అన్నదానం, గచ్చు బావి వద్ద సినిమాల సందడి

**– గోళ్లపాడు పోలేపల్లి మర్రిగడ్డలో వినాయకుడి ఉత్సవాలకు ప్రత్యేకత**



ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: వినాయకుడి ఉత్సవాలు అంటే భక్తి, పూజా కార్యక్రమాలతో పాటు గ్రామీణ వాతావరణంలో సామూహికంగా నిర్వహించే కార్యక్రమాలు గుర్తుకొస్తాయి. గోళ్లపాడు పోలేపల్లి మర్రిగడ్డలో జరిగే వినాయకుడి ఉత్సవాలకు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. రాత్రివేళ నిర్వహించే అన్నదానం, గచ్చు బావి వద్ద సినిమాల ప్రదర్శన ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

సాధారణంగా ఉదయం వేళ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంటుంది. అందుకు భిన్నంగా ఇక్కడ రాత్రివేళ అన్నదానం నిర్వహించడం విశేషం. గ్రామస్థులు కుటుంబ సమేతంగా తరలివెళ్లి అన్నదానంలో పాల్గొనడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంటుంది. యువత, చిన్నారులు, పెద్దలు కలిసి కార్యక్రమంలో భాగస్వాములు కావడం మరో ప్రత్యేకత.

### గచ్చు బావి వద్ద సినిమాల సందడి

వినాయకుడి ఉత్సవాల్లో మరో ప్రత్యేకతగా గచ్చు బావి వద్ద సినిమాల ప్రదర్శన నిలుస్తోంది. అక్కడి వాతావరణంలో సినిమాలను చిత్రీకరించి, పెద్ద ఎల్‌ఈడీ తెరలపై ప్రదర్శించడం స్థానికులను ఆకట్టుకుంటోంది. రాత్రివేళ కుటుంబాలతో కలిసి సినిమా వీక్షించేందుకు గ్రామస్థులు తరలిరావడంతో గచ్చు బావి పరిసరాలు సందడిగా మారుతున్నాయి. భక్తి కార్యక్రమాలతో పాటు అందరినీ కలుపుకొని సామూహికంగా నిర్వహించే అన్నదానం, వినోద కార్యక్రమాలతో గోళ్లపాడు పోలేపల్లి మర్రిగడ్డ వినాయకుడి ఉత్సవాలు గ్రామీణ సంప్రదాయానికి, ఐక్యతకు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నాయి.

# సైనికుల కుటుంబానికి న్యాయం కోసం ఆర్టీఐ పరిరక్షణ కమిటీ అండ

**– ఇంటి నంబర్ మార్పుపై రికార్డుల వెలికితీత**

**మూడు జిల్లాల కమిటీల చర్యలు**

**మా కుటుంబానికి న్యాయం చేయండి సైనికుడి విజ్ఞప్తి**

**– న్యాయం దిశగా ఆర్టీఐ పరిరక్షణ కమిటీ ఖమ్మం, వరంగల్, జనగాం, జిల్లా అధ్యక్షుల హామీ**







ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ ::: దేశ సరిహద్దుల్లో ఇద్దరు కుమారులు సైనికులుగా సేవలందిస్తున్న ఓ రైతు కుటుంబం ఇంటి నంబర్‌కు సంబంధించిన సమస్యపై, న్యాయం కోసం చేస్తున్న పోరాటానికి మూడు జిల్లాల సమాచార హక్కు పరిరక్షణ కమిటీలు అండగా నిలిచాయి. అధికారిక రికార్డుల ఆధారంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, సమస్య పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాల్లో సహకరిస్తామని, ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీధర్ కాసోజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి, జనగాం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జావిద్, తెలిపారు.

### - సైనికుడి ఫోన్ విజ్ఞప్తికి స్పందన

### దేశ సరిహద్దుల్లో విధులు

నిర్వహిస్తున్న రైతు కుటుంబం వారి చిన్న కుమారుడు ఫోన్ ద్వారా ఖమ్మం జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ కాసోజు ను సంప్రదించి, తమ కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యను వివరించినట్లు తెలిపారు. మేము దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్నాం. బార్డర్‌లో ఉండటం వల్ల కుటుంబ సమస్యపై అధికారులను స్వయంగా కలవడం కష్టంగా ఉంది. మా కుటుంబానికి ఇబ్బందులు, నష్టం జరుగుతున్నాయి. మీ సంస్థ ద్వారా న్యాయం జరిగేలా చూడండి. అవసరమైన న్యాయపరమైన మార్గదర్శకత్వం అందించి అండగా నిలవండి అని, సైనికుడు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన జనగాం జిల్లా ఆర్టీఐ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్, వరంగల్ జిల్లా ఆర్టీఐ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కాట కుమారస్వామి, సమస్యను పూర్తిగా పరిశీలించి, అధికారిక రికార్డుల ఆధారంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చట్టబద్ధమైన చర్యలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

### 4-15 నుంచి 4-15/1, 4-15/2గా ఎందుకు మారింది

ఇంటి నంబర్‌కు సంబంధించిన అంశంలో పాత రికార్డులు, ప్రస్తుత రికార్డులను పరిశీలించాల్సిన అవసరం ఉందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. మొదట 4-15 ఇంటి నంబర్ ఎవరికి కేటాయించారు? ఏ సంవత్సరంలో కేటాయించారు? 1990 నుంచి ఇప్పటి వరకు ఇంటి పన్ను ఎవరి పేరుతో నమోదైంది? ఎవరు పన్ను చెల్లించారు? పాత రికార్డుల్లో మార్పులు జరిగాయా? ప్రస్తుతం 4-15/1 లేదా 4-15/2గా ఇంటి నంబర్ మార్చడానికి కారణం ఏమిటి? అనే అంశాలపై అధికారిక సమాచారం సేకరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటి నంబర్ మార్పు కోసం ఎవరు దరఖాస్తు చేశారు, దరఖాస్తు తేదీ, దానిని పరిశీలించిన అధికారి, మార్పునకు ఆధారమైన ఉత్తర్వులు, అనుమతులు, పాత--కొత్త రికార్డుల్లో యజమాని పేర్ల నమోదు తదితర వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా కోరనున్నట్లు పేర్కొన్నారు.

### - జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఆర్టీఐ

ఈ వ్యవహారంపై సమాచార హక్కు చట్టం--2005 కింద జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఆర్టీఐ దరఖాస్తు సమర్పించి, ఇంటి నంబర్‌కు సంబంధించిన పాత, ప్రస్తుత రికార్డులు, ఇంటి నంబర్ మార్పుకు సంబంధించిన దరఖాస్తులు, అనుమతులు, ఉత్తర్వులు, పన్ను రికార్డులు తదితర అధికారిక వివరాలను కోరనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

### రైతు కుటుంబం ఒంటరిగా పోరాడాల్సిన అవసరం లేదు

వరంగల్ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి, జనగాం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జావిద్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీధర్ కాసోజు మాట్లాడుతూ, దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికుల కుటుంబానికి అవసరమైన సహకారం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వాస్తవాలు అధికారిక రికార్డుల ద్వారా వెలుగులోకి రావాలి. రైతు కుటుంబానికి అన్యాయం జరిగిందా లేదా అనే విషయం రికార్డుల ఆధారంగా స్పష్టత రావాలి. సమస్య పరిష్కారం అయ్యే వరకు సమాచార హక్కు చట్టం, ఇతర చట్టబద్ధమైన మార్గాల్లో అవసరమైన సహకారం అందిస్తాం. రైతు కుటుంబం ఒంటరిగా పోరాడాల్సిన అవసరం లేదు అని వారు స్పష్టం చేశారు.

# బైక్ బజార్ల దోపిడీ.. వినియోగదారుల విలవిల నాసిరకం రిపేర్లు..

**పాత బైక్‌లకు కొత్త రంగులు**

**అధిక వడ్డీ ఫైనాన్స్‌తో నిలువు దోపిడీ ఆరోపణలు**

**ఈఎంఐ ఆలస్యమైతే బెదిరింపులు.. రోడ్డుపైనే సీజింగ్ హంగామా**

**సెటిల్మెంట్ పేరుతో వాహనం తీసుకుని తక్కువ మొత్తానికి మోసం చేస్తున్నారన్న ఆరోపణలు**

ఎల్బీనగర్ ఎల్బీనగర్ పరిధిలో కొన్ని బైక్ బజార్లు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న ఫైనాన్స్ వ్యవహారాలపై వినియోగదారుల నుంచి తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత ద్విచక్ర వాహనాలను నాసిరకంగా మరమ్మతులు చేసి, బయటకు కొత్తవాటిలా కనిపించేలా చేసి విక్రయించడమే లక్ష్యంగా కొన్ని వ్యాపారాలు సాగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాహనం కొనుగోలు చేసేందుకు వచ్చే సామాన్యులను లక్ష్యంగా చేసుకుని అధిక వడ్డీతో ఫైనాన్స్ చేసి ఆర్థికంగా భారాన్ని మోపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకటి, రెండు ఈఎంఐలు ఆలస్యమైనా ఫైనాన్స్ సిబ్బంది పేరుతో కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని, దాడులకు దిగుతున్నారని, వాహనాలను బలవంతంగా తీసుకెళ్తున్నారని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

### రోడ్డుపైనే 'సీజింగ్' హంగామా.





వాహనం సీజ్ చేయాలనే పేరుతో ఐదు నుంచి పది మంది వరకు వ్యక్తులు రోడ్లపై గుంపుగా నిలబడి వాహనదారులను అడ్డుకుని, రౌడీలవలె వ్యవహరిస్తూ దౌర్జన్యంగా వాహనాలను లాక్కెళ్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని చెబుతున్నారు. చట్టబద్ధమైన రికవరీ ప్రక్రియకు బదులుగా రోడ్డుపైనే దౌర్జన్యం చేసి బలవంతపు సీజింగ్ చేయడం ఎంతవరకు సమంజసమన్న వినియోగదారుల నుండి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### 'సెటిల్మెంట్' పేరుతో మరో దోపిడీ.

ఈఎంఐలు చెల్లించలేని పరిస్థితుల్లో వినియోగదారులతో సెటిల్మెంట్ పేరుతో వాహనాలను తీసుకుని, వాటి విలువకు పూర్తిగా తగిన మొత్తాన్ని చెల్లించకుండా తక్కువ డబ్బుతో వ్యవహారం ముగిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వాహనం మార్కెట్ విలువ, ఇప్పటికే చెల్లించిన ఈఎంఐలు, బకాయిల వివరాలను పారదర్శకంగా చూపకుండా వినియోగదారులను ఒత్తిడికి గురిచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. సామాన్యుల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని వాహన విక్రయాలు, ఫైనాన్స్, సీజింగ్ పేరుతో ఎవరైనా అక్రమాలకు పాల్పడుతున్నారా అనే అంశంపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ఎల్బీనగర్‌లోని బైక్ బజార్లు, అనుబంధ ఫైనాన్స్ సంస్థలపై రవాణా, పోలీస్, వినియోగదారుల పరిరక్షణ, సంబంధిత నియంత్రణ సంస్థలు దృష్టి సారించాలి. నాసిరకం వాహనాల విక్రయాలు, అధిక వడ్డీ, బెదిరింపులు, దౌర్జన్యపు సీజింగ్ వంటి ఆరోపణలు పై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.





# నంద్యాలలో వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

**ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర, నిమజ్జనం..**

**అన్ని శాఖల సమన్వయంతో చర్యలు**

**భక్తులు, ఉత్సవ కమిటీల సహకారం అవసరం: మంత్రి ఎం.డి. ఫరూక్**

**అనుమతించిన మార్గాలు, నిర్ణీత క్రమాన్ని తప్పక పాటించాలి: ఎస్పీ సునీల్ షోరాణ్**



నంద్యాల, సెప్టెంబర్ 18: నంద్యాల పట్టణంలో వినాయక నిమజ్జనోత్సవం, శోభాయాత్రను వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎం.డి. ఫరూక్ తెలిపారు. శుక్రవారం చిన్న చెరువులో పరిపాలనా వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, పీఎంఎంఎఫ్ఓ ఎన్‌జీవో ప్రతినిధి వినయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాయని చెప్పారు. వినాయక నిమజ్జనోత్సవం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నిమజ్జనోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీలు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు అధికారులకు సహకరించి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఐదు రోజులుగా ప్రశాంతంగా వేడుకలుజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.. జిల్లాలో గత ఐదు రోజులుగా వినాయక వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా కొనసాగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలను సమర్థవంతంగా పర్యవేక్షించారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, నగర ప్రజలు సమన్వయంతో బాధ్యతగా వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేసినందుకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగానికి మేలు జరగాలని వినాయకుడిని కోరుకున్నట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తే రబీతో పాటు ఇతర పంటలు కూడా బాగా పండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. 70 శాతం విగ్రహాల నిమజ్జనం పూర్తి జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ.. జిల్లాలో వినాయక చవితి వేడుకలు, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు ఇప్పటివరకు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నంద్యాల పట్టణంలో మూడో, నాలుగో రోజుల్లో సుమారు 70 శాతం వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా పూర్తయిందన్నారు. ఐదో రోజు మిగిలిన విగ్రహాల నిమజ్జనాన్ని కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోయినా నిమజ్జనానికి అవసరమైన నీటి సదుపాయాన్ని అందుబాటులో ఉంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాయని చెప్పారు. వినాయక ఉత్సవ కమిటీలు ముందస్తుగా తీసుకున్న అనుమతులకు అనుగుణంగానే కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. పోలీసు శాఖ సూచించిన నిర్దేశిత మార్గాల్లోనే శోభాయాత్రలు నిర్వహిస్తూ, నిర్ణయించిన క్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని కోరారు. ట్రాఫిక్‌కు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలను పాటించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో వ్యవహరిస్తే వినాయక చవితి ఉత్సవాలను మరింత ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

# ఘనంగా అన్న సమారాధన



పెనమలూరు, సెప్టెంబర్ 18 నేటి శుభోదయ: యనమలకుదురు గ్రామంలోని శివపార్వతి నగర్ లో వీరంకి నంది ఆధ్వర్యంలో శివ పార్వతి నగర్ ఫ్రెండ్ సర్కిల్ నిర్వహిస్తున్న వినాయక చవితి పందిరి దగ్గర పూజలు నిర్వహించి మూడు వేల మందికి అన్నసంతర్పణనిర్వహించారు. కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా హాజరు పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమేలు ప్రభాకర్ రావు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ విగ్నేశ్వరుడు అందరిని చల్లగా కాపాడాలని, సమయానికి వర్షాలు పడి పంటలు బాగా పండాలని అన్నారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరికి ఉండాలని కోరారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .